నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY , OCTOBER 18, 2023 | KARIMNAGAR | 3


సిరిసిల్ల: సభలో నినదిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్

# మనమే గెలుస్తాం

సిరిసిల్ల: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, విజయ సంకేతం చూపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

.. 4లో



- నేను, ప్రభుత్వం మీ వెంట ఉన్నం
- సిరిసిల్ల అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది
- ఈ ప్రాంతంతో విడదీయలేని బంధం నాది
- సమైక్య పాలనలో ఎగువమానేరు దుమ్ములేచింది
- నేడు మానేరు సజీవ జలధారగా మారింది
- మండుటెండల్లో మత్తడి దుంకుతుంటే సంతోషంగా ఉన్నది
- ఆనాడు నేతన్నల ఆత్మహత్యలను చూసి చలించిపోయా
- ఈనాడు మీ దగ్గర మంచి నాయకుడున్నడు
- మీ మంత్రి కష్టపడి పనిచేస్తున్నడు
- కార్మికుల కన్నీళ్లు తుడిచేందుకే బతుకమ్మ చీరెలు
- ఎన్నికల వేళ మళ్లీ మోసగాళ్లు వస్తున్నరు
- వాళ్ల మాటలు విని ఆగం కావద్దు
- సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- మంత్రి కేటీఆర్‌పై ప్రశంసల జల్లు

మళ్లీ మనమే గెలుస్తున్నామని, మీ ఆశీస్సులతో తప్పకుండా విజయం సాధిస్తామని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు ఈ రోజు చల్లగా బతికేటట్లు చేసిన మంత్రి కేటీఆర్‌ను మరోసారి మంచి మెజార్టీతో దీవించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు ఆగం జేసేవాళ్లు.. అబద్ధాలు చెప్పేవాళ్లు మీ ముందుకు వస్తున్నారని, వాళ్ల మాటలు విని మోసపోవద్దని సూచించారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా గోసపడే ప్రమాదమున్నదని హెచ్చరించారు. మంగళవారం సిరిసిల్లలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరై, దాదాపు 20 నిమిషాలపాటు ఉత్తేజపూరితంగా ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో కరువు పరిస్థితులు, నేతన్నల ఆత్మహత్యలను ప్రస్తావించారు. ఆనాడు ఎండిపోయిన ఎగువమానేరు, చుక్కనీరులేని మానేరును గుర్తు చేస్తూనే.. ప్రస్తుతం సజీవ జలధారగా మారడంపై సంతోషం వ్యక్తం చేశారు. నాటి కాంగ్రెస్ పాలనను ఎండగడుతూనే.. మళ్లీ కష్టాలు కొని తెచ్చుకుందామా..? అంటూ ప్రశ్నించారు. స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూనే.. మంత్రి కేటీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. మీ నాయకుడికి మంచి భవిష్యత్ ఉందంటూ ఆశీర్వదించారు. సిరిసిల్ల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నాటికి నేటికీ ఎలా మారిందో ఒక్కసారి పోల్చి చూడాలని ప్రజలకు సూచించారు.

- కరీంనగర్, అక్టోబర్17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



## సుంకె రవిశంకర్‌కు బీఫాం

చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మంగళవారం బీఫాం అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌కు వెళ్లిన ఆయనకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫాం అందించి ఆశీర్వదించారు.

## ప్రతి కార్యకర్త ఒక కథానాయకుడు కావాలి

- హుజూరాబాద్‌లో గులాబీ జెండా ఎగరాలి
- ఇక్కడి విజయాన్ని కేసీఆర్‌కు గిఫ్టుగా అందిద్దాం
- బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

.. 12లో

## మళ్లీ గెలిపిస్తే రుణం తీర్చుకుంటా



- ఏడాదిలోగా ఎంఆర్ఎఫ్ పూర్తి
- కరీంనగర్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దుతా
- నేడు రాంనగర్ గ్రౌండ్‌లో ప్రజాఆశీర్వాద సభ
- ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరండి
- వచ్చే నెల 9న నామినేషన్ దాఖలు
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్

.. 2లో

కరీంనగర్: మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

## అభివృద్ధికి చిరునామా

- మారిన కరీంనగర్ ముఖచిత్రం
- భారీగా సీఎం అష్యూరెన్స్ నిధులు
- నేడు కరీంనగర్‌లో ప్రజా ఆశీర్వాద సభ
- హాజరవుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

.. 10లో




తిమ్మాపూర్ రూరల్: కొత్తపల్లిలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్
- మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా
- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- కొత్తపల్లిలో బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీ బాధ్యుల సమావేశం

.. 12లో